
శ్రీ

గురుభ్యోనమః.

నారాయణార్పణమస్తు

ఓం



నారాయణా[illegible]



గ్రంథకర్త

పెనుమల్లి సూరారెడ్డి.

సింహపురి ముద్రాక్షరశాల, నెల్లూరు.

[illegible]–1927.

[వెల రు. 0–2–



ఉపోద్ఘాతము.

అనేక శాస్త్రములకన్న శ్రేష్ఠమైన వేదాంతవ్యాఖ్యానములను వేదములకును నిత్యానిత్యములను విచారించు వారును ఆత్మ నాత్మల విభేదములకును నానావిధ స్వర్గములను కల్పి చెదురుగా గాంచునట్టి తెలివిగలిగిన నరజన్మమెత్తిన మానవు లందరు, పండితులు పామరులు నాగరిక జన్మమెత్తినందు లెల్ల విచారించవలసిన సంగతి యేమనగా. యీ మానవజన్మకు మనుష్యుని తెలివియు, అనుభవములును యితర జన్మలకు లేవు. యింత విశిష్టమైన జన్మనెత్తినను, యితర జీవుల వలెనే వారును ఒకదినము చావవలెనని యొకరు బ్రతుకు మునకు యోగ్యతలేకపోవుటయు, అన్ని జీవులు పోషించినట్లే వారిని యీ పాడు దేహము నెత్తుకు మాంసముల మాత్రము

లతో చేరి యెందుజూచినను దుర్గంధమైనటువంటి యీ పనికిమాలిన శరీరమును పోషించుటయును తర్వాత యీ పాడు ఘటమును విడిచి యితర జీవుల లోడ్పాటు చనిపోవడమున్ను విచారించగా మృగపశుక్రిమి కీటకములతో సమమని చెప్పుటకు యేమిన్ని సందేహము లేకున్నది. అట్లయిన మనపూర్వులు నరజన్మ శ్రేష్టంబని చెప్పిననూట ఉత్తదగునా లేదు. యెట్లనగా వ్యాసులు వాల్మీకులు వశిష్టులు భరద్వాజులు గౌతములు అత్రిజనకజవిభీషణప్రహ్లాద అంబరీష శుక శౌనక పరిక్షిత్తు ఘట్వాంగద రుక్మాంగద అర్జున విశ్వామిత్రు అకూ్రర అజామిళ శబరి కుచేల భృగుడు మృకండు హనుమంతుడు గయుడు సానందుడు కణ్వ గార్గేయ బలి నారద తుంబురుడు మొదలుగాగల పూర్వపు మహానుభావులు గాక యిటీవల కలియుగములో ప్రసిద్ధిజెందిన మహానుబావులు బ్రహ్మంగారు పోతులూరయ్య సిద్దయ్య మస్తాను హజరత్తు వీరయ్య పెద్దదాసు రామదాసు కబీరుదాసు కమాలుదాసు కాళిదాసు చిక్కయ్య శంకరుడు సారంగధరుడు వెంగమ్మగారు వేమనగారు యీశ్వరమ్మగారు గోవిందమ్మగారు నాసరుగారు జ్ఞానానందులు సత్యానందులు నిత్యానందులు సదానందులు సక్కుబాయి మీమాభాయి రామాభాయి గోవిందయ్య గోరాభాయి మొదలుగాగల యిటువంటి మహానుభావులు యికనెందరో కోట్లకొలది నిత్యానిత్యమును విచారించి జగద్వ్యాపకమైన పరమాత్మని స్వరూపములో ఐకసంధానులయి తరుగలేని నిత్యానంద పరిపూర్ణానుభోగమును

పాపము చేయుచున్నారట. యిన్ని జీవులున్ను మనుజులే మోక్షమును జెందిరి. గాని యితర జీవులేవియును మోక్షమును జెందినటుల యిదివరకు గాని యిప్పుడు మనకండ్ల యెదుటగాని చూడను లేదు వినను లేదు యెవ్వరు చెప్పను లేదు. గాన నరజన్మమే మిగుల శ్రేష్ఠమని చెప్పుటకు చెల్లినది గనుక నరులు విచారింపవలసిన యోచనయొక్కటే మనము మనకండ్లయెదుట యొక స్త్రీ గర్భము ధరించి వారి యొక బాలికయో బాలుడో పుట్టుట చూచుచున్నాము గదా ఆ బాలుడు యా గర్భములోనికి యెట్లువచ్చె నా గర్భము చేరక మును యెచ్చటనుండెను. తల్లిగర్భము చేరినంతనే గా శరీరమువచ్చిరూపమాయె నిత్యాత్మము నాటినిరూపమె ట్లుండె పోని అట్లేకదా మనము మనతల్లి గర్భములో నుంటిమి. మనము మన తల్లిగర్భమునకు రాకముందెక్కడ నుంటిమి సరే పుట్టితిమి బాల్యమందున యేమియు తెలియక నుండుటేల తరువాత యౌవనంబున మద కామమోహములచే నిండియుండుటేల కౌమారమున సంసార జలధిలోబడి ద్వంద్వాద్వంద్వములు ఘోరఘోరములు సుఖదుఃఖములు కలిమి లేములు మొదలుగాగల యాశలోపడి యేడ్చేనేల వార్ధక్యమున శరీర అవయవములు బలహీనమై విషయ సౌఖ్యంబు లేమియు నందక పరసుఖమింతైన లేక చచ్చెదనే మోయను భయము గలిగి మృత్యువనుచు దండము పెట్టుచు యిది కపటనాటకంబని తోచక యిట్టి దుష్పరమయి దుఃఖరూపమైనట్టిదియు నైన యీ బ్రతుకే కోరుచు యీ శరీరమును విడచుటకు యిష్టపడక కష్టపడనేల

యిట్లుండుగానే కాలపరిమాణము పూర్తియై చనిపోదురు.
యీశరీరము సున్నావో లేక అగ్నిలోనైనను కలశిపో
దును. యీశరీరములో యుండుయున్న జీవుడెంగు
బోయెను. యిట్టిమర్మము తెలిసినవారే మానవులు లేకుం
డిన దానవులు యిట్టిమర్మమెరిగినవారే మనుజులు లేకుం
డిన పశువులు యిట్టిజ్ఞానము సహించినవారే నరులు
లేకుండిన తిరులు యిట్టిమాయను వర్జించి సాధించిన
మహానుభావులకు నిత్యసుఖములు నిత్యానందములు నిత్య
మంగళములు యిట్టిమార్గమును వర్జించలేక తిరిగెడి మూ
ఢాత్ములకు నిత్యదుఃఖములు నిత్యనరకములు నిత్యవ్యసనములు.

సత్యము. సత్యము. సత్యము.



గ్రంథపోషకులు.

విక్లిణాపేట గ్రామం.

కేసుపర్తి ఆదిశేషయ్య
పెనుమల్లి సుబ్బారెడ్డి
,, రామమ్మ
కోపూరు పిచ్చిరెడ్డి
బొందిలి బాలాజీశింగ్
లక్ష్మమ్మ
బెల్లంకొండ బుడ్డపిల్ల

కొడవలూరు గ్రామము.

పోతిరెడ్డి సుబ్బారెడ్డి

సిద్ధీపురం గ్రామం.

వనమా ఆదెమ్మ
దోర్నాల లక్ష్మమ్మ
మంగళపూడి వెంకట్రామిరెడ్డి
మీదియం సుబ్బమ్మ
నందూరు సుబ్బమ్మ
డేగా లక్ష్మమ్మ
నందూరు మహాలక్ష్మమ్మ

మర్రిపాడు గ్రామం.

ఒద్దిపూడి కనకమ్మ
నాపూరు వెంకమ్మ
సిద్ధవరపు శంకరమ్మ
చెగ్లో కమలమ్మ
కాకాణి సీతమ్మ
యిరుపూరు జానికమ్మ
యిరుపూరు శేషమ్మ
ముడిసుందరమ్మ
ముడి బోయమ్మ
ముడి సుబ్బమ్మ
ముడి శేషమ్మ

ఆత్మకూరు తాలూకా

మహిమలూరు గ్రామం.

వాకాటి నరశింహారెడ్డి
రామకిష్టారెడ్డి
రామమ్మ
వెంకటసుబ్బమ్మ
లక్ష్మిదేవమ్మ
దేపూరు కమలమ్మ
చింతలపల్లి సుబ్బమ్మ

నువ్వురుపాడు గ్రామం.

యేలూరు కామమ్మ

ఆత్మకూరు గ్రామం.

తాళ్ళపురెడి నారసింహారెడ్డి
లక్ష్మమ్మ
శేషమ్మ
యిప్పగుంట రామచంద్రారెడ్డి
చెంచమ్మ
యిందూరు రామచంద్రారెడ్డి
దోర్నాదుల రాఘవరెడ్డి
శ్రీరాం శేషయ్య
పరిశేల వెంకటసుబ్బయ్య
బద్వేలి చిన్నపరెడ్డి
గుండాల సుబ్బరామిరెడ్డి

యింకా కొంతమంది

వహాలి గ్రామం.

రాజా వెంకటసుబ్బయ్య

గంగా చిర్రిపనాయుడు
ఆదూరు వెంకటసుబ్బయ్య
మేకా వెంకయ్యనాయుడు
కొప్పాల వెంకటరెడ్డి
వాకేలి లక్ష్మినరసయ్య
వాకీలి శేషయ్య
యడ్లపల్లి అంకయ్యనాయుడు
కూనల ఆదెపనాయుడు

సంగం గ్రామం

కొణిదల వెంకమ్మ

పెరమన గ్రామం.

చేవూరు అయ్యమ్మ
గొట్టిగొండాల కొండమ్మ
చిరివెళ్ళ రాఘవయ్య
గుండాల అయ్యమ్మ
యినగంటి చినకొండారెడ్డి

పడమటిపాళెం.

రెడ్డుల కొండారెడ్డి

దువ్వూరు గ్రామం.

యినగంటి అచ్చమ్మ
కంతం కోదండయ్య
చింగిరి చలమయ్య

శ్రీకొలను గ్రామం.

దగుమాటి. రామలింగారెడ్డి

ముక్కాపురం గ్రామం.

పెళ్ళకూరు శేషారెడ్డి
,, మహాలక్ష్మమ్మ
,, సుబ్బమ్మ
,, శేషమ్మ
,, అన్నమ్మగారు
మొలకల కమలమ్మ
,, శంకరమ్మ

వెంగారెడ్డిపాళెం.

ఆసం కనకమ్మ
నెల్లూరు కామమ్మ
పోలేపల్లి పిచ్చమ్మ

అన్నారెడ్డి పాళెం

గ్రామస్థులు అందరున్ను

యల్లయ పాళెం.

కాకుటూరు శీతారామిరెడ్డి

బ్రహ్మారెడ్డి పాళెం.

దువ్వూరు రామిరెడ్డి

చన్నపల్లిపాళెం

గండవరపు కోటమ్మ

వెంకన పాళెం.

సోమిరెడ్డి పిచ్చమ్మ
చెముడుగుంట సుబ్బమ్మ

శ్రీ గురుభ్యో నమః.

నారాయణార్యశతకము.

సీ॥ శ్రీరామ మద్గురు సేవింతు సేవింతు
భజియింతు పెద్దల పాదములను
శ్రీకృష్ణచైతన్యు సన్నుతింతు సన్నుతింతు
కరుణజేసెడుతల్లి శారదాంబ
వేదాంతపండితు లెంచికఫలశ్రుతి
మునిశ్రీకరముల మ్రొక్కియుంచి
ప్రాసంబు యతిగణపదమే నెఱుఁగను
తప్పులెంచెదరన్న దప్పులేదు.

తే॥ నాన దయయుంచి నామీద కరుణజూపి
పదములకు సద్భావంబె పారజూచి
తప్పులుండిన దిద్దుడీ దైవమనుచు
అస్మద్విస్మృతి నారాయణార్యసన్న॥

సీ॥ దుర్గులందమను దేరు జెట్టినట్టి లోకాను
నిలకిడ గామది సిలుపనలయు
నష్ఠితమని దేను నష్టసంతానగాను
కని పెట్టి నలగర్గ గర్భినట్టియు
పిడిపనందినగాను నిగకాలమున దాని
తిన్న తిన్నగ కిల్వు తియనలయు
తీసినంతనె చేని శ్రోత్రిపేయగ నాను
కాళ్ళియుండిన పాత్ర కడుపులోను

తే॥ నన్ను తీసియుపండిన జెనకి తాను
దేవినాక్షి ఖిక్షణము పెట్టినట్లు
సాక్షిగ సత్యంబుయగు తీసు సాక్షి పనగ
ఆర్తనవిముక్తి నారాయణ కావ్యనిన్ను॥ 6

సీ॥ పరికాంచిలను జూచి బహుళముగ మంచెదము
దైవసామ్యులను వేడి దెబ్బతిని
పాపపోయెనుమతి పాలిపోయినగాని
మతిలేక యున్నట్లు నటులనుత
నిద్యంబు నెక్కుడ సాధించు గాలేక
అజ్ఞాన తమములో నణగియుంటి
మెరన్న నిన్నటి బోధ యెన్న డెరుగని నాను
పాపపోయెడి మతి పట్టుబడితిమి

తే॥ యుక్తియాసంపమును నేను యెన్న డెరుగ
మీరు చెప్పిన యాజ్ఞకు మిగిలి నడుప
నిఖిలమును జూపుగురుద్రలు నీవటంచు
ఆర్తనవిముక్తి నారాయణ కావ్యనిన్ను॥

పై. నారాయణా నిన్ను నమ్మియుంటిని గదా
మోక్షస్వరూపంబు తొలగిపోవు
నారాయణా నిన్ను నమ్మియుంటిని గదా
రోగ్నడులేనట్టి భయముకాని గలుగు
నారాయణా నిన్ను నమ్మియుంటిని గదా
దాసులవ్వుడయుంగా [illegible]
నారాయణా నిన్ను నమ్మియుంటిని గదా
పాపపుణ్యము చేరినటి గలుగు
పే. కాంక్షించమీరాయట్టి ఘనుడు లేడు
[illegible] వేదశాస్త్రములు [illegible]
[illegible] చేయుమయ్య మీపాదపద్మ
[illegible] పవిత్ర నారాయణ నిన్ను ‖ 4

2. నారాయణా నిన్ను నమ్మికొల్చినయ్య
మనసు నేకము జేయు మహిమ [illegible]
నారాయణా నిన్ను నమ్మికొల్చినయ్య
దొంగలా గ్గురిబట్టు శ్రోతపరమైన
నారాయణా నిన్ను నమ్మికొల్చినయ్య
కన్నికాంతిము యుక్కు శ్రీ [illegible]
నారాయణా నిన్ను నమ్మికొల్చినయ్య
పుట్టుగిట్టులసంది గట్టుపెల్వ
తే. రేవికెక్కమొగానినా కైవల్యమైన
[illegible] నముపాక్యము మీద పేతగులుపనను
[illegible] పిల్లలవై భ్రమ పక్షసమానగ
ఆర్తుల నమ్మితి నారాయణ నాన్యగినిన్ను ‖ 6

సీ॥ జగతిలోపలనుండు జనసంఘములకెల్ల
వరయాదండము జెట్టి యభినుతింతు
క్షితిసలోపలనుండు స్త్రీపురుషులకెల్ల
సాష్టాంగములుజేసి పంతసింతు
మహిలోనగలయట్టి మనుజవరులకెల్ల
తగ్రపణామంబులు తనియనిడుదు
నిలపైనిజన్మించి వెలయుజీవులకెల్ల
వందనంబులుజేసి వడినుతింతు

తే॥ అవనినినుడు జలఘటములన్ని వింటే
అటులపరమాత్మడీఘటా ల[illegible]వింటే
వేరులేదుర యజ్ఞానమిడువుమనగ
ఆత్మనమ్మితినారాయ . ణార్యనిన్ను॥

సీ॥ వినువేడినానయ్య ననుగావరావయ్య
నీదానుడనుబ్రోవు నీకుశరణు
కడతేర్చరావయ్య కారుణ్యమీవయ్య
కాపాడవేమయ్య ఘనుడశరణు
నీదానులనునేల నీకింతరాషేల
నాపాలభూపాల సార్యశరణు
ఆనందమునుగూర్చి అనలంబుచల్లార్చి
అచలంబుచేకూర్చి ఆర్యశరణు

తే॥ దుఃఖజాలంబులంద్రోచు దొరవుశరణు
నిర్మలానందహృదయుండ నీకుశరణు
జగము సమముగజూచునో స్వామిశరణు
ఆత్మనమ్మితినారాయణ ణార్యనిన్ను ॥

సీ॥ నీతివాక్యము నోట నిలచి చెప్పనివాని
జన్మంబు జన్మమే జగతిలోన
భక్తిమార్గము లేక భాగ్యముండినవాని
జన్మంబు జన్మమే జగతిలోన
గాయత్రిమంత్రంబు ఘనత దెలియనివాని
జన్మంబు జన్మమే జగతిలోన
తల్లిదండ్రులమాట దాటెడిపందల
జన్మంబు జన్మమే జగతి లోన
తే॥ తెలియనటువంటివారికి తేటపడదు
దీనిభావమ్ము నెరిగిన దివ్యపరులు
పరమపదవిని జెందంగ పాత్రులనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 8

సీ॥ నారాయణునిబోధ నమ్మియుండినచాలు
సామవేదము నీవు చదివినట్లు
నారాయణునిబోధ నమ్మియుండినచాలు
నిలయజుర్వేదంబు దెలసినట్లు
నారాయణునిబోధ నమ్మియుండినచాలు
పుడమిఋగ్వేదంబు నుడివినట్లు
నారాయణునిబోధ నమ్మియుండినచాలు
సకలపూజలెరింగి సలిపినట్లు
తే॥ వాదమేలనధర్వణ వేదమిదియె
అనుచు పెద్దలునీరీతి ననతియ్యా
నిశ్చయంబుగ మనసును నిల్పలేక
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥

సీ॥ అజ్ఞానియొకటియే సుజ్ఞానియొకటియే
అష్టమదముల ఛేద మంతెగాని
అజ్ఞానియొకటియే సుజ్ఞానియొకటియే
షడ్గుణంబులు లేక సమసిపోవ
అజ్ఞానియొకటియే సుజ్ఞానియొకటియే
పంచేంద్రియంబులు భస్మమైన
అజ్ఞానియొకటియే సుజ్ఞానియొకటియే
మానాభిమానముల్ మాయమయిన

తే॥ జ్ఞాని అజ్ఞానియొకటియే జ్ఞాతవేరు
వేషములుదాల్ప అజ్ఞాని వెతలునిడవు
భాషనేర్చిన బాధలు బాయవనగ
ఆత్మసమ్మతి నారాయణాఖ్యనిన్ను ॥ 10

సీ॥ ప్రాణనాథునిమీద పంతగించినసతి
యమునిచేతులయందు ఆర్తిజెందు
ప్రాణనాథునిమాట పాటించిననట్టి
కాంత కష్టంబులు కాలుడెరుగు
ప్రాణనాథునిబట్టి పలుమాటలడిగిన
కొమ్మపాటును చిత్రగుప్తుడెరుగు
ప్రాణనాథుని మది పాలించికలియని
మగువజేసిన మేలు మంటపాలు

తే॥ యువిదలందరు గుమిగూడి యొకరికొకరు
తెలిపికొనుచును శాంతంబు దెచ్చుకొనుడు
ప్రాణనాధుడే దైవంబు భామకనగ
ఆత్మసమ్మతి నారాయణాఖ్యనిన్ను ॥ 11

సీ॥ కల్లులో బ్రైలు విప్పి కోళ్లనుఖండించి
భక్షించు బహువొంగ భటవలకును
చిన్న పెద్దలమాట చెవిబెట్టి కల్లుత్రా
గి ట్లాటలాడిన చెనటులకును
పేసారకెల్లప్డ పీసానికెక్క్రక
సారాయిత్రాగెడి శ్వానములకు
ఆయాసమును లేక అలవాటువిడలేక
పరకాంతలనుగోరు పాపులకును

తే॥ ?డుపబోవదు దుఃఖంబు వీరినెపుడు
పీడముఖమును వీక్షించు వారికెపుడు
గుఃఖశిఖుసంబు లెప్పుడు దోచుసనగ
ఆత్మనమ్మ్రతివారాయ కార్యసిన్ను ॥ 12

సీ॥ ఇన్నియుగంబులు నెట్లుగతించెనో
కలియుగంబును నేను గాంచినాను
ప్రథమపాదమునందె భయముగ్గైను నాకు
మంచిజన్మమునిచ్చి మంచినావు
ఊరకున్నను గాని వైరంబుగల్గును
పండుకొనుట కింట భయముగల్గు
వేగులేచినదాది విభవవార్త లెగాని
వేదశ్రుతులఘోష వినగరాదు

తే॥ మంచివారికి మర్యాద మానుకొనెను
మాయమాటలు నిలయందు మంచివారయె
కల్లలాడుచు కాలంబు గడుపలేక
ఆత్మనవిమ్రతి వారాయ కార్యసిన్ను ॥ 13

సీ॥ రామనామము నోట రానట్టిరంగమ్మ
చెంగమ్మ నెన్నికల్ చేయుచుండు
అచ్చమ్మ పిచ్చమ్మ ఆదెమ్మ మాటలు
అన్నమైనను లేక ఆడగలరు
పోలమ్మ రామమ్మ పొయ్యికాడం జేరి
కొఱగానిమాట లూ కొడట్టగలరు
కొండమ్మ ఆవల కోటమ్మ యీవల
కనుసైగతో మాట కానగలరు
తే॥ మంచిచెబ్బరలే సట్టి మాటలెల్ల
లోభమే గాని యుండదు లాభమనగ
చూచిచూచియుయెన్నాళ్లు సుఖము లేక
ఆత్మవిస్మృతి నారాయణార్యనిన్ను॥ 14
సీ॥ శాంతంబుగా నోట శంకరాయన్నను
నారాయణాయన్న నర్థమొకటె
కేశవాయనుపల్కు గేరిచెప్పినగాని
హరిహరి యనుమాట అర్థమొకటె
పరమాత్మ తేజంబు భావమందుననిల్పి
మనసు నేకముజేయు మాన్యులకును
పల్కు వేరగుగాని పరమార్థమొక్కటె
మతములెన్నివిలప స్మృతులకెల్ల
తే॥ యెందుజూచిన చైతన్య మెరుకచేత
భేదమింతైనలేకయే బాధలేక
వెలయుచున్నారలని మది వెతలుమాని
ఆత్మవిస్మృతి నారాయణార్యనిన్ను॥ 15

సీ|| నీదయ నాపైన నిండియుండినచాలు
పరుగెత్తు మనసును పట్టిబరుప
నీచూపు నాఛాయ నిలిచియుండినచాలు
షడ్గుణంబులలోని పోరు మెదుపు
నీరూపు నాకంట నిండియుండినచాలు
రూపనామక్రియల్ రూపుమాపు
నీప్రేమ నాప్రాపు నిండియుండినచాలు
పాపరాశిని వెంట పారదోలు

తే|| యెట్టులైనను యున్నాళ్ళకేని గాని
యెన్ని జన్మంబులకు గాని యెరుక చేత
విడువబోనయ్య నీపదంబు విడువనయ్య
ఆత్మసవిస్మృతి నారాయ కార్యనిష్ఠ 16

సీ|| గుణరహితుండైన గురుడు యే జగజెట్టి
గుణములారును బట్టి కుదుట బెట్టు
నిజగురుని వెదుకండి నీమంబు విడకండి
సత్యంబు గనుగొండి సౌఖ్యమండి
మాయగురుల మనవద్దు మరిదారి లేదమ్మ
బాధమొందగనమ్మ భక్తి సమ్మ
మనసు నిశ్చలమౌట మనముగోరెదము
గురుబోధలేకున్న కుదరదన్న

తే|| ఉన్నదున్నట్టు గాహించు నున్న దగను
బోధమనసుకు పొసగించు భూరిసుధను
విషయ సౌఖ్యంబు మనసుకు విషమసంగ
ఆత్మసవిస్మృతి నారాయ కార్యనిష్ఠ 17

సీ॥ అహోయా సంసార మగ్నులంపముగదా
గురుబోధవిన్నట్టి గుణాలకెప్పుడు
పరకాంతలనుజూడ భయముగల్గునుగదా
గురుబోధవిన్నట్టి గుణాలకెప్పుడు
జీవహింసయుచేయ చేతులాడవుగదా
గురుబోధవిన్నట్టి గుణాలకెప్పుడు
పెద్దలసేవయే పొద్దుగౌరవముగా
గురుబోధవిన్నట్టి గుణాలకెప్పుడు
తే॥ గురుప్రబోధలువిన్నట్టి గుణములెల్ల
నిట్టిగుణములునిలయందు నిలువవలయు
సద్గుణంబులు లేక దుస్సాధ్యమనగ
ఆత్మనమ్మితినారాయ ణాఖ్యనిన్ను॥ 18
సీ॥ రామనామమునోట రాబల్కుటెల్లను
నిలకడగామది నిలుచుకొరకే
జపమాలమంత్రంబు శ్రద్ధగోరుటనెల్ల
నిలకడగామది నిలుచుకొరకె
శివరాత్రిపండుగల్ చేయుచుండుటనెల్ల
నిలకడగామది నిలుచుకొరకె
దానధర్మంబులు తగజేయుటెల్లను
నిలకడగామది నిలుచుకొరకె
తే॥ కోర్కెలోనుండుమనసుకు కొదువకొదువె
కోర్కెలేనట్టిమనసుకు కొదువలేదు
కొదువలేనట్టిపదవిని కోరినాడ
ఆత్మనమ్మితినారాయ ణాఖ్యనిన్ను 19

సీ॥ నారాయణా యంచు నోరు బల్కనె కాదు
రసనేంద్రియము రుచుల్ రాల్చవలయు
నారాయణా యంచు నాలుకాడిన కాదు
ఘ్రాణేంద్రియాపేక్ష కట్టవలయు
నారాయణాయన్న నానందమును గాదు
శబ్దంబు సమముగా జాటవలయు
నారాయణాయన్న పారాయణము గాదు
త్వక్కింద్రియము గాల్చి తెరచవలయు
తే॥ చెవులు నలుపాదిరంగుల నెఱుగబోకు
జయ బ్రహ్మంబటంచును భావమెంచు
యుక్తిరో సమభావంబు నెఱుగుమనగ
ఆత్మసమ్మతి నారాయణాఖ్య నిన్ను 20
సీ॥ నారాయణా నిన్ను నమ్మినందుకు నేను
నట్టిదపనిపీడ న్యాయమయ్యె
దైవంబు నీవంచు దనరి నమ్మినవాని
నిటుజేయ నాయందు నేమిదెప్పు
తల్లిదండ్రి నీవంచు తమపాదములు నమ్మ
తనయుని నిటు పీడ తప్పదేమి
తనయునియందున్న తప్పులు జరికింప
తండ్రికి చెల్లునా ధరణిలోన
తే॥ తనయు నెడ నేమైన తప్పులున్న
తక్షణంబున శిక్షించ తండ్రికగును
నీవు విడిచిన విడలేను నిన్ను నేను
ఆత్మ నమ్మి ని నారాయణాఖ్య నన్ను ॥ 21

సీ॥ లేలేదు లేవయ్య లేకుండబోవయ్య
యీకీర్తియగునందు యెఱుగలేదు
చెడ్డవాడనుకుంటె చెప్పిపోవగరాద
చెప్పిపోయిన నేమి చేయువాడ
తండ్రికిపడుకరు తనయులుండినగాని
యెచ్చుతగ్గులమది నెంచబోదు
యింతయేలను వాదు సదృష్టమిటులుండె
మాయందు మీకేల మమతగల్గు

తే॥ మఱవలేనయ్య మీరూపు మానసంబు
కరుణజూడుము మాయందు కపటిరమ్ము
వీడు నామంబు ప్రాణంబు నిత్యమనుచు
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను ॥ 22

సీ॥ అష్టమదంబులు నన్నంటియుండినగదా
నను గావమని మిమ్ము నమ్మగలిగె
షడ్గుణంబులు నన్ను చంపుచుండగగదా
నను గావమని మిమ్ము నమ్మగలిగె
మూడవస్థలు నన్ను ముంచుచుండగగదా
నను గావమని మిమ్ము నమ్మగలిగె
పంచేంద్రియంబులు చంచలించగగదా
నను గావమని మిమ్ము నమ్మగలిగె

తే॥ వీనినడుమను నేజిక్కి వినుకుచుండి
యెటులచూచిన దుఃఖంబు యెక్కువాయె
వేదుకోవయ్య నీచెంత చేరియుందు
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను ॥ 23

సీ॥ షడ్గుణంబులులేని సారంబునీరూపు
చవిలేదుకాబట్టి చవరుయిటకు
మూడవస్థలులేని మూర్తింపునీరూపు
చవిలేదుకాబట్టి చవరుయిటకు
అష్టమదంబులు అంటవినీరూపు
చవిలేదుకాబట్టి చనరుయిటకు
పాపభేదములేక వర్తిల్లునీరూపు
చవిలేదుకాబట్టి చనరుయిటకు

తే॥ అరయగంజియె పానకంబనెడివారు
పాలమీదను నాపేక్ష పడగబోరు
గొంచిచూడగపాలనే రొక్కవనగ
ఆత్మసమ్మతి నారాయ కార్యనిష్ఠ॥

సీ॥ చూచితే బ్రహ్మంబు చూడంగవలెగాని
వేరుచూపులచూడ వెఱ్ఱితనము
నడచితే గురువెంట నడువంగవలెగాని
వేరుబాటలనడ్వ వెఱ్ఱితనము
ఆడినసత్యంబు లాడంగవలెగాని
వేరుమాటలనాడ వెఱ్ఱితనము
పాడినతత్వంబు పాడంగవలెగాని
వేరుపాటలపాడ వెఱ్ఱితనము

తే॥ వినగవలెనన్న సద్బోధ వినగవలయు
కనగవలెనన్న గురుమాట కనగవలయు
నమ్మవలెనన్న గురుమాట నమ్మవనగ
ఆత్మసమ్మతి నారాయ కార్యనిష్ఠ॥

సీ॥ పరకాంతగనినంత భ్రమిసిచూచెడిమది
గురుపాదములనమ్మి కుదురబోదు
సత్యంబుచెప్పను సంకోశపడుమది
గురుపాదములనమ్మి కుదురబోదు
అన్నదమ్ములటంచు అపేక్షపడుమది
గురుపాదములనమ్మి కుదురబోదు
పరులనుదూషించు పనికిమాలినమది
గురుపాదములనమ్మి కుదురబోదు
తే॥ జీవరాశిని సమముగా భావమెంచు
మనసుతప్పక బ్రహ్మంబు మార్గమరయ
యితరమార్గంబులన్నియు యెక్కవనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 26
సీ॥ సరిగమల్ పాడుచు సంచరించెడిమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
యిరుగుపొరుగులపోరు వినిసంబ్రపడుమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
తనకుమించినపనికి త్వరపడునామది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
కష్టమొచ్చెడివేళ కలతజెందెడిమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
తే॥ నిష్ఠగలిగియునీయందు నిలుచుమనసు
యిట్టి విషయంబులన్నియు విడిచిపెట్టి
యేకదృష్టినిమనసుకు నేరుగజేయ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥

సీ॥ స్థూలదేహంబునిట చూడంగలేదాయె
సూక్ష్మదేహంబునిన్ను జేరగలేదు
కారణదేహంబు కానంగలేదునిట
జాగ్రతనీతూపు చాటలేదు
స్వప్నంబునీ వేళ వచియింపలేదాయె
తమరూపుసుషుప్తి తగలబోదు
యింకెట్లునీతూపు యెఱిగించవేమయ్య
యేలాగువెతకితే యెఱుకపడును

తే॥ యిన్నిలేనట్టిమార్గంబు యేదోయదియె
తన్నుయెఱుగుతురీయంపు తత్వమనుచు
నాకుజెప్పంగమీపై మనంబునుంచి
ఆత్మసమ్మతినారాయణార్యనిన్ను॥

సీ॥ గ్రంథంబులన్నియు కలయజూచినగాని
గురువుచూపినబాట గురుతుగాదు
వేదంబులన్నియును వెదకిజూచినగాని
గురువుజూపినబాట గురుతుగాదు
సకలశాస్త్రంబులు చదివిచూచినగాని
గురువుజూపినబాట గురుతుగాదు
గాయత్రిమంత్రంబు ఘనభావమునుజూడ
గురువుజూపినబాట గురుతుగాదు

తే॥ మనసులోనుండు మర్మంబు మానలేక
ఎవరు సాధింపనేమియు వేరులేదు
వేదములసంబులన్నియు వెకలటన్న
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥

సీ॥ తిథివారనక్షత్ర తెరదీసివేయగా
సమరసభావంబు సరళిగాదె
గొప్పకొద్దులనెడి గోడడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె
తూర్పు పడమరయను మార్పులులేకున్న
సమరసభావంబు సరళిగాదె
మానాభిమానమను మడుగడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె

తే॥ యివియెమాయకు హేతువై వెలయుచుండు
జరుగవలెనయ్య యివిలేని స్థానమునను
విడువబోకున్న ఘనమంచు యెఱుగజేయు
ఆత్మనమ్మితి నారాయణార్యనన్ను॥ 30

సీ॥ భార్యపిల్లలమీద భ్రమశియుండునుకొంత
సొమ్ములులేవంచు సొలయుకొంత
భూములులేవంచు పొరపాటుననుకొంత
గొడ్డుగోదులచింత గొడవకొంత
యిండ్లులేననికొంత యీర్ష్యంబుమరికొంత
ధనములేదనికొంత ఘనముకొంత
గురువుదొరకకకొంత గురినిల్వకనుకొంత
చిత్రంబులనుకొంత చిక్కుకొంత

తే॥ కొంతకొంతంచునిదెజీవ కొల్లబెట్టి
మనసుయీరీతి చెప్పుచు మాపుగడుపు
పగలుయీరీతి జెప్పియు పాడుచేయు
ఆత్మనమ్మితి నారాయణార్యనన్ను॥ 31

సీ॥ గురుపుత్ర చెప్పినబోధ గరిని చూడరా
దేహమే తానను దిగులుదొలగు
గురునా చెప్పినబోధ గరిని చూడరా
సంసారచింతలు సమసిపోవు
గురు చెప్పినబోధ గరిని చూడరా
నేను జీవుండను పట్టువిడును
గురువై చెప్పినబోధ గరిని చూడరా
బ్రహ్మంబు నేనను భక్తిగదురు
తే॥ నిత్యభవంబునజేసిన కర్మఫలము
గుణములన్నియు నరిగాను కూటమగును
కోరిన గుణములు గలయందు కుదురువసగ
ఆత్మసమిత్రుతి నారాయణార్యనన్ను॥ 32

సీ॥ కనకంపుగట్టయిన ఘనరాతిగట్టయిన
కట్టివానికి భేధ గుణములేదు
కృష్ణనామంబొండె రామనామంబొండె
శబ్దంబు వేమిటికి సమముగాదె
పాలుస్నానమువొండె పాషాణమొక్కటె
భేధమెరుగనియట్టి పిన్నలకును
భాగ్యంబు నొండెయు భాగ్యంబు నొక్కటె
మానసభ్రమలెల్ల మానవునకు
తే॥ ఇంద్రియంబులు మనసను నింతకేయు
మనసు మారినయపుడెల్ల మనకు సఖులు
ముక్తిమార్గంబు దొరకును ముందె యనగ
ఆత్మసమిత్రుతి నారాయణార్యనన్ను॥ 33

సీ॥ నీను గ్రైండి వేరాస నేస్వంగ
నెల్లిపోయిన జీవి కేమియెరుక
యేడ్చియేడ్చియు గొంతు యెండిపోవుటె గాని
వెళ్లిపోయిన జీవి కేమియెరుక
క్రిందమీదను పొర్లి గిజగిజలాడిన
వెళ్లిపోయిన జీవి కేమియెరుక
పరరికిమనయేడ్పు హైసంబు దెలియక
మనసు నేడ్చెడివారు మహిని గలరు

తే॥ జన్మలో నెల్లమానవ జన్మమేలు
యనుట సత్యమనుమాట మనసు కెక్కె
సృష్టిమనుజుడు యెక్కుడో యెరుగుకొఱకు
ఆత్మ సమ్మతి నారాయ ణార్యమిన్న॥ 34

సీ। ఒరులను నిందించ నొప్పుకొందురు గాని
తన్ను తానిందించి తరచ లేరు
వేరు మార్పులుజూచి వెక్కిలు బొందురు గాని
తన మార్పు తాజూచి తరచ లేరు
యితరుల మాటలు యెగతాళి జేసేరు
తనమాట తప్పులు తరచ బోరు
యింకొకరి నడత లెంచబోదురు గాని
తన నడతలో తప్పు తరచబోరు

తే॥ పుట్టినప్పుడే యీ బుద్ధి పట్టుబడియె
బ్రహ్మవ్రాసిన వ్రాలు దుర్భరములైన
... గరిగించుచున్నవని చూడుమనగ

సీ॥ అలసతే నియములేదు అరకదున్నగనాకు
నీయందుమనసును నిలుపలేను
కలకాలమైనను కల్లుతీయుదుగాని
నీయందుమనసును నిలుపలేను
కొడవలిచేబట్టి కోలకోయుదుగాని
నీయందుమనసును నిలుపలేను
పస్తునోస్తులులేక పద్దుడంచెడిగాని
నీయందుమనసును నిలుపలేను
తే॥ ఆశమోసముయెరుగ దన్నటులగాను
అన్యమాటలుసత్యంబు అంటినట్లు
నీసురూపంబునితరము నెరుగవసగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 36

సీ॥ యిసకొండ అంకమ్మ యీమారుపోలమ్మ
ముందరిపొట్టెమ్మ ముంగరమ్మ
కనకదుర్గాంబమ్మ గట్టుకొండాలమ్మ
గంగమ్మకామమ్మ గంపలమ్మ
చెంచుకాశేరమ్మ చెలగికర్గోలమ్మ
నరయపిట్టాలమ్మ నాగలమ్మ
మహాలక్ష్మిమహామ్మాయి మారమ్మచౌడమ్మ
పిల్లలకాశేరి పిక్కలమ్మ
తే॥ యిట్టిదేవతలెల్లను యిలనుజేర
చిక్కినానయ్యచిక్కిన చిలుకరీతి
దిక్కుదెలియకదైవాల దేవుడనుచు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 37

సీ॥ గురుబోధయైనగాను కుక్కలగుపలుగాను
తాఁపుపోకలతోడ వెనుకతిరుగ
గురుసేవయైనగాను గుణముంచవలెజీవ
తిరిపెగాండ్లనుగాను తిట్టికొట్టి
గురుభక్తియైనగాను గండెలదురుమజీవ
సల్లీవులగాదు నరికించంప
గురుపూజయైనగాను గొప్పకిష్టముజీవ
కోడిపెట్టెలగాను గొంతుగోయ
తే॥ యెందుకుర జీవ యిఁకనైన యెరుకగలిగి
నడుపవలెనయ్య హింసయే నరకమనుచు
శాస్త్రసద్ధతి చెవులకు చాటుచుండ
ఆత్మపవిత్రనారాయ కార్యసన్న॥ 38
సీ॥ కామమా నీకింత కఠినహృదయంబేల
దాసులకిడనుండ ధర్మమగునె
మోహమా నీవెత్తి మార్గంబు విడిపోవు
తెద్దియుడనుండ బద్ధియటవె
కోర్కెలో క్షమలార కోరివేడెదమిమ్ము
భక్తులయి యుండ భావ్యమగునె
మదమత్సరములార మరుపరేమా పనుల్
సాధులయి యుండ సరసమటనె
తే॥ చాలుచాలును మీతోడ సఖ్యమనుము
జగమునందున్న సజ్జనుల జాలి
వానిపడకేచు దాతనీవనుచుకోరి
ఆత్మపవిత్రనారాయ కార్యసన్న॥ 39

సీ॥ నీళ్ళలోపలచేప నీరునెఱుగనియట్లు
వెదక నేలనె దేవు వెర్రిమనసు
వెన్న చేతనుండ వెదుక నేతికి రోల
కరగబెట్టగనెయ్యి గాదెమనసు
స్వల్పగణములకే డక్క నిల్వలేకన యాశ
పరము జేరగ లేవు పందమనసు
అష్టగుణములనీవు చెండివేయగ లేక
తిరుగులాడకె పట్టె తిక్కమనసు
తే॥ జలము గానక యాజల చరములెల్ల
తిరిగి తిరిగియున్నదున్ని దిగులుకెంది
కాలమంతయు గనలేక గడపెననగ
ఆత్మనమ్మితి నారాయణా కార్యనిమ్న ॥ 40
సీ॥ వసుధయుత్స్యపుచిన్న భ్రమసియుండెకి మాడ
నెండియుంచును భ్రమయ నెఱుగయుండె
యెండ గాయుచుండ యెండమావుల జూచి
నీరుగా భావించ నీరునగునె
పేద భాగ్యమున్నట్లు స్వప్నంబులోగన్న
నిదుర లేచినతోడ నిజమునగునె
దారిలోపడియున్న త్రాడు ద్రొక్కియు పన్ను
విషమెక్కెనని చెప్ప వెరుపనిజమె
తే॥ భ్రమయె లేకున్న కలదంచు పలుకనేర
భ్రమయె జయలందు మున్ముందు ప్రభవమొందె
భ్రమయు లేకున్న జయలకు జయమెయగునె
ఆత్మనమ్మితి నారాయణా కార్యనిమ్న ॥ 41

సీ॥ తల్లిదండ్రులచేత తనువుద్భవంబాయె
తలచరా తలిదండ్రి దైవమనుచు
తలిదండ్రిలేకున్న తానులేడాయె
తెలియరా మర్మంబు తేటపడగ
తలిదండ్రులెందుకో తనయులెందుకొ చూడ
యెందుకీయేర్పాటు యెరుగరాదు
యెందుకు సుఖదుఃఖ మెందుకు జన్మంబు
అనుసంశయముగదా ఆపుజేయు

తే॥ యిట్టి సందేహమంతయు విడిచిపెట్టి
ఘట్టిధైర్యంబు మనసందు గదియబట్టి
గురువుదరిజేర మోక్షంబు దొరకునన్న
ఆత్మసమ్మతినారాయ ణార్యనిన్న॥ 42

సీ॥ కల్లుత్రాగెడి దుష్టకర్ముండు కర్ముండు
గడచునా యమలోక గతులుగాక
షారాయిపూరించు చపలుండు చపలుండు
పోవునా యమలోక పురముదాటి
పరస్త్రీలగోరెడు పాపుండు పాపుండు
కదలునా యమలోక గమెడిదాటి
నాపాటిలేరనెడి నరపశ్వు నరపశ్వు
నడచునా యమలోక నరకమిడచి

తే॥ దుఃఖమీనాల్గు యమలోక దూతలయ్య
వీటిబిడిపించు వీలును వెతకరయ్య
వీటిబిడిపించ యమునికి వెరుపడనగ
ఆత్మసమ్మతినారాయ ణార్యనిన్న॥ 43

సీ॥ గురువుల నిందించు కుటిలుల కెరుకయె
పరమగూఢంబైన పరమపదవి
పెద్దలనిందించు పందుల కెరుకయా
పరమాత్మయనునట్టి భావమెరుగ
యతులను నిందించు యేలులకు యెరుకయా
పరబ్రహ్మమనునట్టి పరమబయలు
వేదమార్గముఁజేయు వెధవలకెరుకయా
సాధుల ఆనంద సౌఖ్యపదవి
తే॥ తారతమ్యంబు దెలియని తామసులకు
యేమియు నలవేళ యున్నాడు యెరుగరయ్యా
నమ్మనామాట న్యాయంబు ననుచు చెప్ప
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను ॥ 44
సీ॥ క్రోధమ్ముబట్టినవారి కోరతవేయు యముండు
నారాయణాయంచు నడువరాదె
దుర్మార్గనరులను దుండించును యముండు
నారాయణాయంచు నడువరాదె
కోపంబుగలవారి కోదండమేయించు
నారాయణాయంచు నడువరాదె
జారచోరులబట్టి చేరంపములగోయు
నారాయణాయంచు నడువరాదె
తే॥ వేదశాస్త్రంబు లీరీతి విశదపరుప
పులులసమమంచు గుణముల పోల్చలేక
దిక్కు దెలియక నీవె నాదిక్కటంచు
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 45

సీ॥ శమన కింకరులతో సంసారమునుజేయ
మరగి మరచితిమయ్యా మదినిభక్తి
ఆలుపిల్లలువారె అన్నతమ్ములువారె
అక్కచెల్లెలువారె అంతుదెలియ
బావమరుదులువారె బంధువర్గమువారె
అత్తమామలువారె అంతుదెలియ
పినతండ్రియెవరయ్యా పెత్తండ్రి యెవరయ్యా
ప్రాణస్నేహితులెవరో పారజూడు
తే॥ మంచిజ్ఞానంబు గలయట్టి మనుజుడైన
పాడుజేసియు యమపురి కంపగలరు
వేరులేరయ్యా కింకరుల్ వెతకుమనగ
ఆత్మసమ్మితినారాయ దార్యనిమ్న ॥ 46
సీ॥ భార్యపిల్లలుయెట్లు బ్రతుకుదురనియెడి
చింతమాత్రమెగీత చెరుపబోరు
యిద్ద పొరుగలజూచి యేడ్చుచుండురెగాని
తలవ్రాత తుడువను తరమె మనకు
కష్టమొచ్చినవేళ కడుదుఃఖపడుటేల
ముందుబెట్టినకష్ట మెందుబోను
యింతలేమిడిచేమ యెట్లోర్చెదనుయన్న
పెట్టుకున్నను పృథ్వి పుట్టబోదు
తే॥ యిప్పుడనుకున్న కార్యంబు యేమిటికద్దు
యెద్దివచ్చిన సమముగా యెంచవలయు
యిప్పుడైనను సుగుణంబు తెరుగుమనగ
ఆత్మసమ్మితి నారాయ దార్యనిమ్న ॥ 47

సీ॥ ఏ ముదు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ఆలుబిడ్డలునీకు అడ్డపడరు
ఏ ముదు బెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
రక్షింపబోరన్న తమ్ములెవరు
ఏ ముదుబెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ప్రాణస్నేహితులడ్డ పడగబోరు
ఏ ముదుబెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
రక్షించరాయయ్య తల్లిదండ్రి

తే॥ యొకరిబాధను యొకరి కేల
కర్మ శేషంబు యాతీరు గడచెగాని
నీవు నిజమని నమ్మకు నిక్కమనగ
ఆత్మసమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 48

సీ॥ కోటికిపడగెత్తి గొప్ప బొందినగాని
మనసుతృప్తిని జెంది మానుకొనదు
వేదంబులును నాల్గు సాధించినను గాని
మనసుతృప్తిని జెంది మానుకొనదు
భూపతిగాబుట్టి భూమునేలినగాని
మనసుతృప్తిని జెంది మానుకొనదు
గొప్పగాబంగారు కొండలు దొరకినా
మనసుతృప్తిని జెంది మానుకొనదు

తే॥ మనసునకుచాలు భాగ్యంబు మహినిలేదు
పరమ ఆనందమునుగూర్చు భాగ్యగురువు
దరినిజేరిన మనసుకు తనివియనగ
ఆత్మసమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 49

సీ॥ మట్టిగుంటను బెట్టి మన్నుగప్పెడి మేను
సబ్బుబిళ్ళలతోటి స్నానమేల
కుక్కలు భక్షించు టక్కు బొమ్మకు నేల
పట్టంచు ధోవతల్ పరుపుదిండ్లు
కట్టెపుల్లలు పేర్చి కాల్చివేసెడి మాయ
ఘటము కేలను కీర్తి గౌరవములు
నెత్తురు మాంసంబు నిండు బొమ్మకు నేల
బంగారు నగలను బాగు జెట్ట
తే॥ యేహ్యమనుచును మర్మంబు నెరుగబోరు
తెలియలేరయ్య మాయను తొలుగలేరు
యిట్టి బూటక మెరుగుట యెవరొ యనగ
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥ 50
సీ॥ తలిదండ్రులకు నెల్ల దహనకర్మలు చేయు
తనయునికే మైన దడుపుగలదె
తనయీడువారంత తన యెదుట మృతినొంద
మనగతి యేమంచు కనగలేరె
పక్కలోనున్నట్టి బాలుండు చనిపోవ
జననికి నేమైన జంకుగలదె
పోయె పోయె నటంచు పొర్లాడుటయె గాని
యేమి చిత్రమటంచు నెరుగబోరు
తే॥ యిట్టి కపటంబు గల్పించు యీశు డెవడొ
కపటసూత్రంబు నెరిగెడి ఘను డెవండొ
సర్వమయుడవు నీవె సర్వంబుయనుచు
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥ 51

సీ॥ లిఖితమయ్యెడియుండు లేములొచ్చెడివేళ
అనుభవించక తీరదయ్యా మనకు
సుఖదుఃఖములు రెండు జొరబారు వేళలో
అనుభవించక తీరదయ్యా మనకు
లాభనష్టంబులు లభ్యమయ్యెడివేళ
అనుభవించక తీరదయ్యా మనకు
గౌరవంబపకీర్తి ఘటియించు వేళలో
అనుభవించక తీరదయ్యా మనకు
తే॥ దైవము విధించునీ రెండు తప్పబోవు
ఒక్కతీరున కాలంబు నుండుటరుదు
ఎప్పుడు విడదయ్యా కర్మంబు నెవరికైన
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥ 52
సీ॥ నొసట వ్రాసిన వ్రాలు నొకతీరుగానుండ
కోరిన భాగ్యంబు కూడగలదె
ముందటి కర్మంబు మూలమిప్పుడు రాగ
భగవంతుడిచ్చిన ఫలము గలదె
ఆర్యులాడెడి మాట అపహాసమును జేయు
పాపరాశికి మంచి బ్రతుకు గలదె
పరమాత్ముడేపాటి పక్షపాతియు గాదు
నీవిచ్చినంతయే నీకునిచ్చు
తే॥ పంచభూతంబులకు పైన బరగువాడు
ఇంద్రియంబుల చేష్టల నెరుగువాడు
రాత్రి పగలును లేని రా రాజనంగ
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥ 53

సీ॥ అన్నవస్త్రములుల్ల అలసియుండెదమని
మూరుగఁగోలుసుఖుటుంబము మూర్ఛిలంచు
మురుగఁగోలుసుఖులుల్ల మోహాంబునిషబోడు
రాజ్లికపన్మ్రలు ప్రుదక్షి గపలగోరు
కింబెకానుకలుగోరు ఘనపతకములగోరు
చంద్రహారములాది చాలగోరు
శక్తిలేకను ప్రభ్వి పనిపోవునే గాని
మరణంబులేదంత మానగోరు
తే॥ అహహా చిత్రంబు ఉడియన్న నంటియగను
రాజ్యమంతయు రాగోరు రాకయున్న
తెలియరా పట్టిదుఃఖంబు తీరపనగ
ఆత్మనమ్మితి నారాయణాఖ్యనిన్ను॥ 54
సీ॥ ద్రవ్యంబులేదంచు చింతపడబోకు
ధనము దాంధ్యములల్లు తాపమానసు
సౌమ్యములులేవంచు సొలయ నేలను నీవు
యెపుడు జూచిన భయం జెరుగ మనసు
పిల్లలులేరంచు పేరాస నీకేల
మనమూబట్టగనేమి మంచిగలిగె
యశము లేదంచును అతిచింత నీకేల
మనుజుల మెచ్చుకోలే మనకునేల
తె॥ జన్మరూపంబులెత్తియు యిలను మాయ
ఎక్కనియ్యదు ఆచలంబు ఎరుగనీదు
తొలగి నడువర సౌఖ్యంబు దొరకుననగ
ఆత్మనమ్మితి నారాయణాఖ్యనిన్ను॥ 55

సీ॥ కోపంబు యనియెడి ఘోరమృగముజంప
గడ్డంబు పెంచిన ఘనుడవీవె
కామక్రోధంబనెడి కారు పులులనుజంప
కాషాయమునుగట్టు ఘనుడవీవె
మదమత్సరములను మదపు శేన్గునుజంప
రుద్రాక్షు దాల్చిన రుద్రుడీవె
మోహ లోభములను మొనగాండ్ర జతజ
విభూతి పూసిన వీరుడీవె

తే॥ పెంచవలెనన్న గడ్డంబు పెంచవచ్చు
పూయవలెనన్న భూతిని పూయవచ్చు
నిలుపలేరయ్య గుణములు నిక్కమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 56

సీ॥ యింద్రియంబులమత్తు హీనపరచియెకదా
వేమనార్యులుభువి వెలయగలిగె
యింద్రియంబులమత్తు హీనపరచియెకదా
బ్రహ్మంబు సిద్ధయ్య బడసెకీర్తి
యింద్రియంబులమత్తు హీనపరచియెకదా
తరిగొండ వెంగమ్మ పరముఁజేరె
యింద్రియంబులమత్తు హీనపరచియెకదా
మస్తాను హజరత్తు మహినివెలసె

తే॥ రామదాసును కబీరు రమణమీర
జరుపుచున్నారు మహిమలు జగతియందు
గాన వైరాగ్య మిలయందు గాంచుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను 57

సీ॥ మొగలిపువ్వును దెచ్చి మెచ్చి చేతికినివ్వ
పెట్టవలసినచోట పెట్టబోడు
పిల్లికూనను దెచ్చి ప్రియముతో బెంచిన
పాలకుండనుదోర్చియు పంతమిడదు
ఉండ కుండగబోదు ఉల్లిగడ్డకు కంపు
పన్నీరు పూసిన బయలుపడును
లోకవాసనయనెడి లోభంబుచేనరుడు
పరమ ఆనందంబు పాడుజేయు

తే॥ ఉల్లికంపకు పన్నీరు నోర్చనట్లు
చల్లపాత్రను నిలదోర్చియు పిల్లియట్లు
చలనమునకోడి అచలంబు తొలగుననగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 58

సీ॥ యేమిరా యీనటన యెంచి చూడగ స్పష్ట
ఉత్తమాటలుగావు ఉన్నదింతె
సిరిసంపదలు గల్గి చెలగుచుండెడివేళ
బంధులే యూరూర పారజూడు
కలిమిభాగ్యముతగ్గి కష్టంబులోనున్న
యున్నట్టి బంధువుల్ ఉత్తదాయె
చేతుల కష్టంబు చేయుచుండిననాస్ప
సతి సుతుల్ నీకింపు జరుపగలరు॥

తే॥ శక్తిలేకను కష్టంబు సైపలేక
యూతకఱ్ఱయు చేబట్టి యూగునాడు
పలుకనివ్వరు నోరెత్తి పాపమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 59

సీ॥ తనువు మాంసబాయో తన్వి యెవ్వరో యంచు
తర్కించుచుండుటే తారకంబు
దూషణంబు లేదంచు దూషింతె తెలిసినవెన్క
సాధించవూనుటే సాంఖ్యమగును
చెల్లు మేమియు లేక చెదరకుండగనిల్వ
అమనస్క యోగాను అదియేసుమ్ము
అదియె జీవన్ముక్తి అదియె పరిపూర్ణంబు
అదియె బ్రహ్మైక్యంబు అనుట బాధులు
తే॥ ఇట్టి పరిపూర్ణ మహిమను ఎరుగు నరులు
జన్మ జన్మంబునకుగాని జరుగబోదు
నిక్కమనగను ఈబాట చిక్కకొరకు
ఆత్మనవిస్మృతి నారాయ భాగ్యనిమ్న॥ 60

సీ॥ ముద్రలోపల బయల్ ముందుగన్పడుగాని
సర్వంబు బయలంచు చాటబోదు
ముద్రటంచును మనము మురియుచుండుటెగాని
ఎగురు పెద్దుప గంత ఎత్తురీతి
వేరువస్తువుజూపు వెట్టిముద్రిలు నేల
తనుతాను జూచుటే తగినముద్ర
తన భార్యనిడనాడి తగినట్టి పనియుంచు
విటకత్తె పొందుకై వెతకినట్లు
తే॥ సుఖము లేకున్న గొప్పకు సుఖమటంచు
ఏడ్చుచున్నారు నిజమును ఎరుగలేక
బయలు కన్యంబునంతయు బాధయనగ
ఆత్మనవిస్మృతి నారాయ భాగ్యనిమ్న॥ 61

సీ॥ అరయ ముద్రలు నైదు అంటిచూడక యున్న
ముక్తి లేదని యొకడు మురియుచుండు
శాంభవి షణ్ముకి సార మెరిగిన జాలు
పనిలేని పాట్లని పలుకునొకడు
ఖేచరి భూచరీ క్రియ సాధకరాజని
పట్టువిడువకుమంచు పలుకునొకడు
మధ్యలక్ష్యము చాల మంచిదయని చెప్పి
వాడుచుందురు మనుజ వరులు చాల॥

తే॥ వీటివల్లను బ్రహ్మంబు విదితమగునె
పంచముద్రల పట్టించు పరమముద్ర
ఎరుగవలెనన్న నీదయ యేదనుమంచి
ఆత్మసమ్మృతి నారాయ ణార్యనిన్ను 62

సీ॥ అతిథి వాకిటజేరి అరచి భిక్షము వేడ
ఆదరించుటగాదె అచలపదవి
కొట్టితిట్టియు తన్ను కోపించువారిని
ఆదరించుటగాదె అచలపదవి
తన శత్రువులనెల్ల తనకు మిత్రులటంచు
ఆదరించుటగాదె అచలపదవి
నొప్పించ కొరులను నొవ్వకుండగ తాను
ఆదరించుటగాదె అచలపదవి॥

తే॥ ఇట్టి సద్గురు దరిజేర యిమునుకర్మ
అట్టిగురువులు దొరకుట యరుదనంగ
నీకు అన్యము నితరుల నెరుగలేక
ఆత్మసమ్మృతి నారాయ ణార్యనిన్ను॥ 63

సీ॥ సాలెజంగమబాంత్రప సాతానిబట్లు
గొల్లకమ్మలు రెడ్లు కమ్మరులును
బోగమీడిగతురక బుడబుక్కదొమ్మర
బండపాములయెరుక బ్రాహ్మకులము
యానాదిచెంబడి యలమకప్పలపడ్డి
కంసాలిమంగలి కమ్మరులును
బొందిలీబత్రాజు బోయసుకాలి
మాలమాదిగచెంచు మరాటిశెస్త్ర
తే॥ రజకగంధళ్ళదాసర నిరాజ్యమందు
అరరెయీక పటనాటకం బరసిచూడ
పరగబొంపలేరు పరమాత్మయొకటన
ఆత్మనమ్మిత్రి నారాయణార్యనిన్న 72

సీ॥ యెలులుయేనుగపులుల్ యెనుములెద్దులుజింక
తోడేండ్లపందులు దుప్పులొంటె
కుక్కలుపిల్లులుగాడ్దె గట్టిబునకలు
సీమకుక్కచిఱుత సింహములును
గొర్రెకోతులు మేక కుందేళ్ళమెంటపల్
కస్తూరిమృగములు కణుతలెత్తి
ముంగిసముచ్చంగి ముండ్లపందియూడుత
యుడుముతొండయుబల్లి మూసరెల్లి
తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగబొందెలువేరు పరమాత్ముడొక్కడె
అనెడివాక్యంబు రీతిని అరయుమనగ
ఆత్మనమ్మిత్రి నారాయణార్యనిన్న॥ 73

సీ॥ కాకికోవెలచిల్క కాజకొంగయు నెమలి
గుడ్లగూబలుగద్ద కోడిచిలువ
పమిడికంటెపిచుక పాలపిట్టలంకి
గోరంకికొక్కెర గూడబాతు
నల్లంచినకచిత్ర నారాయణాపక్షి
కంకణజీరంగి కంపకోడి
గిజిగాడిసాళువ గిన్నికోళ్ళునుడేగ
పోట్టిబాతులుగువ్వ బోరవలును

తే॥ అరరెయీాకపటనాటకం బరసిచూడ
పరగబొందెలువేరు పరమాత్ముడొక్కడె
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనవిస్మృతి నారాయణాఖ్యనిన్ను॥ 74

సీ॥ వెలగవేపియువేప వెదురుచింతయుజువ్వ
మఱ్ఱిపిర్ననమునగ మామిడపిశె
చందనముచందనము చౌబూరగిమద్ది
పొన్న పొగడలునిమ్మ పునుగుజామ
శ్రీకటూకియుకుమ్మ టెంకాయకుంకుడు
నేరేడుమారేడు నెద్దివద్ది
పనసరేగునుతాడి పచ్చారిగన్నేరు
అరటియీతయుఇప్ప ఆరెగొట్టి

తే॥ ఆరరెయీాకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితి నారాయణాఖ్యనిన్ను॥ 75

సీ॥ గడ్డిమోగయుకుంటె గజ్జారతసమును
చెముడున్నియుగూను చిన్నెలలు
వెచ్చిపిచ్చియు వెఱ్ఱి వెతిమతచైత్యము
గొడ్రాలునత్తియు గుజ్జలకమ్మ
మందమతిమూర్ఖత్వ మరుప్రసంగియుఁ ఱంకు
తల్లిమొక్రియు బొల్లి దొంగితనము
కఠినముదుర్బుద్ధి కపటంబులీనిగిట్టు
పాపకర్మకులభ్య ఫలితమిదియు
తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్రతి నారాయణార్యనిన్ను. 76
సీ॥ శాంతశమదమంబు సత్యంబుసుగుణంబు
సిరియుసంపదమంచి శివునిభక్తి
నిర్భయముఆనంద నిపుణతనిష్కపటి
నియమంబువ్రతములు నిత్యమానంద
భూతదయాజ్ఞాన పుణ్యాదానంబులు
శతరహితముచాల ఓదరకు .
దేహసౌందర్యంబు తెంపునుదైర్యంబు
పుణ్యకర్మకుఫలము ప్రదమినిదియె
తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్రతి నారాయణార్యనిన్ను॥ 77

సీ॥ యీపరగాలికి నీతాకురాలునా
చలిగాలికోణకునా చట్టురాయీ
ఊగగజ్జెనెమాయిను ఉడతపూపులతోడ
జాలకజోపునెగజమ్ము శునకమానకు
తమకజోపువెగడి తగరుటూపులతోడ
వెళ్లబారువెలమత్ వెంపకెరచి
చేటితోఁ పరంగ చెదురునే వేషంబు
భూమియాకదలునె పులియినా
తే॥ జ్ఞాతవేత్తైన అపరోక్ష జ్ఞానియెపుడు
చలనమానకు నేపాటియును తొలగబోడు
కోటికోక్కారు యీతీరు కుదురునవగ
ఆత్మసమ్మతి నారాయ జ్యోతిస్సు॥ 78
సీ॥ అలమాకోశ్వంబున కాగాధనందమం
డెట్లయెవ్వనోమిత్ర డెంచిచూడ
సం డెంచెశనిమిత్ర డవిభావమందున
యెట్లయెవ్వనోకష్ట మెంతబెట్టె
గోపన్నసుమిత్రు గొప్పగాతానీషా
యెట్లయెవ్వనోకష్ట మెంతబెట్టె
పారంగధరుడెంచె జనవంచుచిత్రాంగి
యెట్లయెవ్వనోకష్ట మెంతబెట్టె
తే॥ శస్త్రలేకున్న కీర్తిని జెందలేరు
గానశాస్త్రాని మిత్రుగా గాంచవలయు
శాంతమానసద్దిదిదాః పో జగతియంతగ
ఆత్మసమ్మతి నారాయ జ్యోతిస్సు॥ 79

సీ|| నూఁదెజ్ఞమునందు జోష్టించనంటెను
సాధ్యంబు గాదయ్య జగతియందు
గోవ్రపాలనుపిండి గోసంటికెక్కింప
సాధ్యంబు గాదయ్య జగతియందు
తనకుగల్గినసుతుల తనలోననిమిడింప
సాధ్యంబుగాదయ్య జగతియందు
వేటివెల్లువత్రిప్పి వెనుకకునడిపించ
సాధ్యంబు గాదయ్య జగతియందు

తే|| షడ్గుణంబులుపీటితో సమముగాద
గుణములారుటినిలయందు కూర్చివేయ
జన్మరహితంబునిలయందు జయమనంగ
ఆత్మసమ్మితి నారాయ ణార్యనిష్ఠ|| 80

సీ|| బ్రహ్మాండమంతయు పాలించుపరమాత్మ
జీవుడ నేనంచు చెప్పగలిగె
ఆనందమును నెపుడు అనుభవించెడిబ్రహ్మ
జ్ఞానవిముఖంబు అందగలిగె
రూపనామములేని రూపాంతకుండిల
ఖండరూపములెత్తి గడుపగలిగె
యేవికారములేని యేకాక్షరుండిల
అఖిలవికారంబు లంటగలిగె

తే|| తెలిసితెలియనివారికి తెగనిగొడవ
తెలియవలనయ్యగురునిచే తేటపడగ
తెలియనటువంటి వారికిది తిక్కయనగ
ఆత్మసమ్మితి నారాయ ణార్యనిష్ఠ|| 81

సీ॥ అయోధ్యవిడిరాము డడవికేగినరీతి
పరిపూర్ణమిడియాత్మ బయలుదేరె
నళరాజు రతుపర్ణు నమ్మికొలచినయట్లు
అజ్ఞానమునకొగ్గి ఆత్మయుండె
చండాలుడా హరిశ్చంద్రుదిట్టినయట్లు
నాత్మయింద్రియములకు నణగియుండె
తనరూపమును మారు పత్నిన్నికైవడి
ఆత్మమాంసపుదేహ మంటగలిగె
తే॥ నప్పుడు తనరాజ్యపదవికి నరగినట్లు
మఖిలమహి నేలు హరిశ్చంద్రు మాడుగాను
జరుగనలెనయ్య యిహమిడిచి సత్యమనగ
ఆత్మనమ్మిరతి నారాయణార్యనిన్ను॥ 82
సీ॥ మహిమీదభాషలు మతములెన్నగమనకు
తరముగాదిలలోన దరచిచూడ
కన్నడమింగ్లీషు ఘనలతురకము తెనుంగు
అరవసంస్కృతభాష లవనిలోన
శివబౌద్ధపాషండ శ్రీవైష్ణుమతములు
క్రైస్తుమహమ్మదు క్రమముగాను
రామానుజాహిందు రాజమతములయాము
పలుకుజనులకులేదు పరమపదవి
తే॥ యిట్టిమతబాషలలయందు యెంచలేరు
మతములెన్నయిన గుణముల మాన్పలేవు
మతములేనట్టి దేజ్ఞాన మహిమయనగ
ఆత్మనమ్మిరతి నారాయణార్యనిన్ను॥ 83

సీ॥ మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
యితరమతములతాను యెంచబోడు
మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
అన్యరంబులనాడ అరుగబోడు
మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
అన్యజీవులజంప నరుగబోడు
మనసునిలుకడజేరు మార్గంబుగనుగొన్న
తనువృశృంగారంబు తాల్పబోడు

తే॥ కాననిటువంటిదారిని గాంచువారె
పెద్దలగుగానినితరుల పిలువరాదు
అనుభవంబునుమాటల కందడనగ
ఆత్మవిస్మృతి నారాయణార్యనిన్ను 84

సీ॥ పంచభూతమువల్ల పంచేంద్రియములాయె
పరగనైదును ప్రపంచమాయె
కన్నుముక్కునునోరు కర్ణంబ కాయంబు
పంచాక్షరమనుచు పలుకుబుధులు
పంచాక్షరమునెపుడు పఠనచేయుచునుంటె
అయిదుమతములచేరె అణగగలవు
అయిదునొకటిగజేయు ఆతడెపోజగజెట్టి
పట్టినయీపట్టు పట్టవలయు

తే॥ ఇట్టిమర్మంబు దెలియుట కిలనుజనులు
భూతరువాసితు జడలను పొందుగోరు
వున్న లేకున్న నొకటియై వుండుననగ
ఆత్మవిస్మృతి నారాయణార్యనిన్ను॥ 85

సీ॥ రుద్రాక్షలకు జ్ఞాన రూపంబు కలదన్న
గజరాజు రుద్రాక్ష కట్టలేదు
భూతిబూసిన జ్ఞాన పూర్ణులౌననియన్న
సారంగధరుడెప్డు సలుపలేదు
జడలు పెంచుటవల్ల జన్మరహితంబన్న
జనకజ డేపాటి జడలు పెంచె
కాషాయములవల్ల కల్గు మోక్షంబన్న
కష్టైనా మార్గ్గమందు ఘనుడుమూందు
తే॥ కోర్కెతో వేయు వేషంబు కుటిలమన్న
తనకు తానవచ్చు వేషంబు తొల్చవలయు
కపటవేషంబు నిజమును గాంచవనగ
ఆత్మసమ్మితి నారాయణార్యనిన్న॥ 66

సీ॥ ఆత్మమామసుందిట్టి ఆపనిబ్రతుకుటకన్న
పసనాకి దినిజీవ మొడలవచ్చు
మగనివారదులదిట్టి మసలుచుండుటకన్న
భక్షించగన్నెరు పప్పమేలు
అన్నదమ్ములదిట్టి ఆవనిబ్రతుకుటకన్న
వదివేసుకుని భువి వోరగవచ్చు
పాపాత్ములను చేర బరగుచుండుటకన్న
పమతెరుగకమాభావి బడుటమేలు
తే॥ పురుష స్త్రీ జాతులెవరైన పుడమినిట్టి
జీవనము గోరినిలనుండు జీవికన్న
తాగ్రిగుటయు వేలుపిషమును భరణీయనగ
ఆత్మసమ్మితి నారాయణార్యనిన్న॥ 67

సీ॥ శివశివాశివశివా శివశివాయనువారు
శివలోకమందునా వెలగుచుండు
హరిహరీహరిహరీ హరిహరీయనువారు
వైకుంఠపురమునా వరలుచుండు
రామరామారామ రామయ్యయనువారు
పుణ్యలోకమునందు పొరలుచుండు
కృష్ణకృష్ణాకృష్ణ కృష్ణయ్యయనువారు
విష్ణులోకమునందు వెలయుచుండు
తే! జగతిలోపలగలయట్టి జనులలోన
నెవ్వరైననునీరీతి నెనరుగల్గి
భజనచేసినసౌభాగ్య పదవియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 88

సీ॥ భక్తులగాపాడి పదవులిచ్చెడిదివ్య
నారాయణ వెల్లప్డు నమ్మరయ్య
సాధులగాపాడి సౌఖ్యంబులిచ్చెడి
నారాయణ వెల్లపుడు నమ్మరయ్య.
దాసులగాపాడి దరిజేర్చుదేవుడు
నారాయణ వెల్లపుడు నమ్మరయ్య
కవివరులగాపాడి కరుణజూచెడిస్వామి
నారాయణ వెల్లపుడు నమ్మరయ్య:
తే॥ భాగ్యభోగంబు లిలగోరు పాపజనులు
మోక్షమనవెద్ది నెరుగరు మూఢజనులు
కట్టకడతేరుమార్గంబు గాంచరనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 89

సీ॥ కోడిపెట్టతో సమము గురువుగా నెంచుడీ
కోడిపిల్లలు శిష్యకోటులెంచు
వేదవాక్యములనెడి నెరవుదిబ్బలు త్రవ్వి
తమపిల్లలకునిచ్చు తత్వబోధ
అజ్ఞానమును గద్ద నటుదూరమున జూచి
భ్రమనిపిల్లలకు భయమునీచ్చు
పారియామెచ్చినతోడ పారదోలును గాని
పిల్లిగద్దకుమాత్ర పెట్టబోదు
తే॥ మంచి హితగురువు శిష్యుల మహిని గాంచి
కలిగిస్వాత్మబోధిపదమును గాంచువరకు
విడడు సద్గురువుని నెరుగుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 90

సీ॥ రాజ్యంబులేలిన రాజులందరు యేరి
మనముచ్చటలు యెంత మానరయ్య
గ్రంథంబులన్నియు కల్పించు కవులేరి
మనముచ్చటలు యెంత మానరయ్య
మాటతప్పనియట్టి మహిపతులేరయ్య
మనముచ్చటలు యెంత మానరయ్య
వెయ్యేండ్లు బ్రతికిన వేత్తలందరు యేరి
మనముచ్చటలు యెంత మానరయ్య
తే॥ అట్టి మహనీయులందరు అరిగినారె
మాలపోలిక పూరిలో మాటలేల
అనెడిసామ్యంబు మనబ్రతుకు అరయుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 91

సీ॥ కాళ్లుచేతులు లేని కరిమొండెమైనను
బ్రతుకజూచునుయోర బహుదినాల్లు
సిరిసంపదలపోయి చీకాకుపడుచున్న
బ్రతుకజూచునుయోర బహుదినాల్లు
తినుటకన్నము లేక తిరుప మెత్తుచునున్న
బ్రతుకజూచునుయోర బహుదినాల్లు
ఐశ్వర్యమును బోయి అపకీర్తిపాలైన
బ్రతుకజూచునుయోర బహుదినాల్లు
తే॥ యిదియెజన్మంబునకునౌర హేతువయ్యె
యింత తాపత్రయమె గాని యిడుముముముడు
చచ్చువారలు వూరకె చావరనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 92

సీ॥ కులకాంతశయ్యపై కూడియుండెడివేళ
పాలుమాలిక చేయు పాడునిద్ర
పరస్త్రీలశయ్యపై పవ్వళించినయపుడు
అంతులేనురనిద్ర అంటరాదు
పద్మాసనము వేళ పరమాత్మస్మరియింప
అప్పుడెముసరించు ఘోరనిద్ర
చోరత్వమునకెళ్లి సొత్తులెదకెడివేళ
భస్మమైపోవునా పాడునిద్ర
తే॥ జ్ఞానమునకు నజ్ఞానకాండమునకు
మంచిమాటకునిల చెడ్డ మాటలకును
చలముగలవన్న నివిరెండు సవతులనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 93

సీ॥ బాల్యమందున యాట పరుగులెత్తుచునుండ
తీరికెప్పుడు లేదె తిక్కమనస
యవ్వనంబున స్త్రీల యాగడంబులనుండ
తీరికెప్పుడు లేదె తిక్కమనస
కౌమారమునగల్గు కర్మసంసారంబు
తీరికెప్పుడు లేదె తిక్కమనస
వార్థిక్యమందున వణకు గొణగులనుండ
తీరికెప్పుడు లేదు తిక్కమనస

తే॥ యిట్టిజన్మంబునందజ్ఞాన మిడుమపడున్న
తీరికింకెప్పుడుండునే తిక్కమనస
మంచిగ నెరిగించు గురునెదుక మార్గమనగ
ఆత్మనవిస్మృతి నారాయ ణాఖ్యనిన్ను॥ 94

సీ॥ కాశీప్రవాసము తిరెక్కి ఘనతబొందినగాని
మనసునిలుకడలేక మంచిలేదు
రామకోటియు వ్రాసి రామభజనలు చేయు
మనసునిలకడలేక మంచిలేదు
అమరనిఘంటులు అరగమెరిగినగాని
మనసునిలకడలేక మంచిలేదు
గోదానభూదాన కోట్లుచేసినగాని
మనసునిలకడలేక మంచిలేదు

తే॥ కోర్కెతో జేయు ధర్మంబు గొప్పదైన
కొద్దిఫలితంబు మాత్రమే కూడివచ్చు
భగవదర్పితమౌగ జేయ ఫలమనంగ
ఆత్మనవిస్మృతి నారాయ ణాఖ్యనిన్ను॥ 95

సీ|| శీఘ్రాట్మతైమది శివ్రునియందుంచిన
 చిక్కదా మోక్షంబు చిటికెలోన
పరస్త్రీలపై ప్రేమ పరమాత్మనెడనుండ
 చిక్కదా మోక్షంబు చిటికెలోన
గృహకృత్యములయాశ గురునియందుంచిన
 చిక్కదా మోక్షంబు చిటికెలోన
ఐశ్వర్యములపయి ఆత్మయందుంచిన
 చిక్కదా మోక్షంబు చిటికెలోన
తే|| చోరుడొక్కడుకండంగ చొచ్చువేళ
యెంతజాగ్రత్తనుండునో యోగినీవు
యింద్రియంబుల నారీతి యెరుగమనగ
ఆత్మసవిమృతి నారాయ ణార్యనిన్ను|| 96
సీ|| సతిసుతులపోషించ సకలపాపముజేయు
 చచ్చిపోయినవెనుక చాకు లెవరు
ధనధాన్యములుబహు తాపంబునను దాచు
 తానుచచ్చినవెనుక దాచు లెవరు
ప్రాణస్నేహితులంచు బహుసంతసమునుండు
 జీవమిడిచినతోడ స్నేహమెవరు
భార్యతప్పలుచేయ పగబట్టిసాధించు
 పరలోకమునకేగ భార్యయెట్లు
తే|| అష్టబంధనలోకమ్మై సౌరమాయ
సక్కబంధనమిడడీయు వరకుచాల
కష్టమికలేదుసులభంబు గాంచుమనగ
ఆత్మసవిమృతినారాయ ణార్యనిన్ను 97

సీ॥ ఆలుబిడ్డలుతనకు అణిగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
అన్నతమ్ములుతనకు అణిగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
సిరిసంపదలుబోయి చిక్కులొచ్చినతోడ
సంసారమదిగొప్ప సాగరంబు
బీదతనమునభాగ్య పేరాసగలిగిన
సంసారమదిగొప్ప సాగరంబు
తే॥ సప్తజలధులనీదియు పైపవచ్చు
యిట్టిసంసారమొకఘంటయీదరాదు
ధరనుయీకష్టమునుదీర్ప దైవమనగ
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను 98

సీ॥ కాశిరామేశ్వరం కాళహస్తియుకంచి
తిరుపతిరుణాచల తిరువళూరు
శ్రీశైలవిరుపాక్ష శ్రీపండరీపురి
సంఘంబుమదురయు తుంగభద్ర
పాపవిమోచనా భద్రాచలంబును
త్రిపురాంతకముకోటి తీర్థవాది
శ్రీరంగమయోధ్య శ్రీరామతీర్థంబు
మంగళగిరిడిల్లి గంగయమున
తే॥ తిరిగిచూచుటమంచిదే తెలివిగల్గి
యేమిఈస్నానఫలితంబు యేమియంచు
యెందుకేర్పరచిరోపెద్ద లెరుగుమనగ
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥ 99

సీ॥ రాచకురుపులు మేహ రణగందులును తీట
గజ్జమరదయు పైత్య గాపకోరుకు
తలనొప్పిజ్వరములు దామరకజన్నెలు
కడుపునొప్పియు కళ్ల కండ్లుకలక
కీళ్లనొప్పులులూట్లు కినురుపాటును జలుబు
మలబద్ధకము మరుకు మడిమిపోట్లు
పెద్దరోగముచచ్చు పిత్తవాతంబులు
శూలనొప్పులు పాడలు నుల్లదిండ్లు
తే॥ చీము నెత్తురు మాంసంబు చేరినట్టి
యిట్టిజన్మంబుపై మోహ మెంతగలిగె
మత్తునిడువరకు నిది దెలియ మరుగుయనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను॥ 100
సీ॥ ధనము సంపాదించి ధరమేటియౌనన్న
అలకు బేరునికన్న అధికమన్నె
చదువుచదివియు జగతి సాధించవలెనన్న
శారదతోపాటి చదువబోదు
సౌందర్యమున నేను జగతికెక్కువయన్న
మన్మధుసరిరూపు మహిని లేదు
బుజబలాఢ్యము చేత భువినేలెదమయన్న
సమయాకుండును కాల యమునిచేత
తే॥ ధనము శౌర్యంబు చదువుకు ధరణిలోన
అధికుడని చెప్పలోకంబు అంతులేదు
పరగ్రక్ష్లోదమువరియే పదవియనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను॥

సీ॥ ధనధాన్యములమది తగలకుండినగదా 101
గురువులమేమంచు కులుకుటకును
అవనికపకము వెండి కాళవిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
వాదుపీరనునట్టి వైరమిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
జింహాగుహ్యాము రెండు చెదరకుండినగదా
గురువులమేమంచు కులుకుటకును
తే॥ యిదియె అజ్ఞానమనునట్టి దిలనుమాయ
జీవుడను పేరుదీనికే చెలగుచుండు
పిటిపిడిపించ దేవుడై వెలయునగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 102

సీ॥ మంచిమాటలు బైట మాట్లాడగను వచ్చు
కపటంబు మదిలోన కలుగవచ్చు
పరులకు ధర్మంబు బాగజెప్పగవచ్చు
తా మదీదలగొట్టి తరుమవచ్చు
శాస్త్రపద్ధతులంత చదివిచెప్పగవచ్చు
తానుసుగుణములేక తప్పవచ్చు
గురుపుత్రులటంచు కులుకుచుండగవచ్చు
జారచోరములెల్ల జరుపవచ్చు
తే॥ మాటలెప్పుడు కపటంబు మాన్పలేవు
చదువులెప్పుడు గుణముల చంపలేవు
పకరికొరకేయు వేషంబు వలదనంగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 103

సీ॥ మేమధికమంచును మిట్టిపడుటేలను
మరణంబులేకుండ మానగలరె
మేమధికమంచును మిట్టిపడుటేలను
మలమూత్రములు రాక మానగలరె
మేమధికమంచును మిట్టిపడుటేలను
మాంసదేహము వేరు మార్చగలరె
మేమధికమంచును మిట్టిపడుటేలను
యింద్రియవ్యాపార మీడగలరె.
తే॥ జననమరణంబులును సర్వ జనులకొకటె
అగ్ని నీరును పృథివికి అంటులేక
నరులకంటన సాధులు నగుదురనగ
ఆత్మసమ్మితి నారాయణార్యనిన్ను॥ 104
సీ॥ మేలుకొనుమో జీవ మేలుకొనుమో జీవ
చూపు తక్కువగాక చూడునపుడె
మేలుకొనుమో జీవ మేలుకొనుమో జీవ
కరచరణములు పుష్టి గలుగునాడె
మేలుకొనుమో జీవ మేలుకొనుమో జీవ
చెవులకు శబ్దంబు చేరునాడె
మేలుకొనుమో జీవ మేలుకొనుమో జీవ
తెరుపు మరుపులు లేక తిరుగునాడె
తే॥ వూతకర్రయు చేపట్టకుండునాడె
కుక్కిమంచంబులో చేరకుండునాడె
మేలుకొనువాడు జగమున మేటియనగ
ఆత్మసమ్మితి నారాయణార్యనిన్ను॥ 105

సీ|| లాలిపాడవెదెప్ప లాలిపాడవేజీవ
లాలినారాయణా లాలియంచు
లాలిభక్తులపాల లాలిరత్నముమాల
లాలినారాయణా లాలియంచు
లాలివరములదొరవు లాలిగురువులగురువు
లాలినారాయణా లాలియంచు
లాలిముక్తికిదాత లాలియుక్తికిదాత
లాలినారాయణా లాలియంచు
తే|| లాలియోపరమానంద లాలిలాలి
లాలిపరిపూర్ణ గుణనిధి లాలిలాలి
అనెడిపుణ్యులుమోక్షాని కర్హులనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను||
సీ|| అజ్ఞానమునుబాపి ఆనందమొసగెడి 106
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జీవభావముబాపి చెలగిబ్రహ్మముజూపు
గురుస్వాములారతి కొనుడుకొనుడు
పూర్ణ్వలోకంబు వుపముదెల్పెడిస్వామి
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జన్మరహితముగల్గ జాడదెలిపెడిదేవ
గురుస్వాములారతి కొనుడుకొనుడు
తే| కొనుడువోస్వామిహారతి కొనుడుకొనుడు
పచ్చకర్పూరమనుమాయ ప్రజ్ఞయనెడి
పళ్లెరమునందుహారతి పట్టుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను|| 107

సీ॥ పెనుమర్తివంశంబు మునిపాలగోత్రంబు
పంటకులంబున పరగుఘనులు
రమణసుబ్బారెడ్డి రామాంబకును నేను
అగ్రాత్మజుడనూర యాఖ్యుడగుచు
నారాయణార్యనీపేర నీశతకంబు
గావించితినిగాని కవినిగాదు
గురువుచెప్పినమాట మరలఁజెప్పితిగాని
గొప్పమెప్పులుగోరి చెప్పలేదు
తే॥ వాదభేదంబు క్రోధంబు వదలువరకు
నేను నీవను తత్వంబు నిలుచువరకు
దేవ యీ శతకమునీవు గావుమనుచు
ఆత్మసమ్మతి నారాయణార్యవిన్న॥ 108

శ్రీ

నారాయణార్య శతకము

* సంపూర్ణము



సింహపురి ముద్రాక్షరశాల. నెల్లూరు.